నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 327 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 14 శుక్రవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఎండాకాలం వచ్చింది

### ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగని శ్రీను**


హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగని శ్రీను

హయత్‌నగర్/నగరనిజం: ఎండాకాలం ప్రారంభమైంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా గాలి ఉష్ణోగ్రత 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉన్నప్పుడు శరీరంలో నీరు తగ్గడం (డీహైడ్రేషన్), హీట్ స్ట్రోక్, అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి ఎదురవుతాయని ఆయన అన్నారు.

**● ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:**

1. తగినంత నీరు త్రాగాలి రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు త్రాగడం అవసరం.
2. ప్రతినిత్యం తేలికపాటి ఆహారం తీసుకోవాలి తాజా పళ్ల రసాలు, పెరుగు, బటర్ మిల్క్, నీటి పదార్థాలు అధికంగా తీసుకోవాలి.
3. బయటకు వెళ్లేటప్పుడు ముసురు లేదా గొడుగు వాడాలి దారుణమైన ఎండలో ఉండాల్సిన అవసరం ఉంటే తల, మెడ భాగాలను తడి గుడ్డతో కప్పుకోవడం మంచిది.
4. పగటి 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో తిరగకూడదు ఈ సమయంలో భయంకరమైన వేడిమి ఉంటుంది. అత్యవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలి.
5. గాలి చలిమంటల నుంచి పిల్లలను, వృద్ధులను రక్షించాలి వీరు అధిక ఉష్ణోగ్రతకు ఎక్కువ ప్రభావితం అవుతారు.
6. వేడి ప్రాంతాల్లో శరీరానికి చలువనిచ్చే వస్త్రధారణ చేయాలి తెలుపు లేదా లైట్ కలర్ దుస్తులు ధరించడం ఉత్తమం.
7. ఊపిరి తిత్తుల సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి పొడి గాలులు, వేడి ప్రభావం ఎక్కువగా ఉంటే శ్వాసకోశ సమస్యలు మరింత తీవ్రమవుతాయి.
8. వేడిగా ఉన్న చోట్ల, ఉక్కపోతగా ఉండే గదుల్లో ఎక్కువ సమయం గడపకూడదు గది కిటికీలు తెరిచి గాలి చొరబడేలా చూడాలి.

**● అధికారుల సూచనలు పాటించాలి.**

ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రజలకు సూచనలు చేస్తూ, ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరైనా హీట్ స్ట్రోక్‌కు గురైతే వెంటనే నీడలోకి తీసుకెళ్లి శరీరానికి చల్లటి నీటితో మర్దన చేసి, అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## రాజేందర్ రెడ్డిని పరామర్శించిన స్నేహ బృందం



**నారాయణపేట, ఫిబ్రవరి 13, (నగర నిజం ): బిఆర్ఎస్ యువ నాయకుడు రాజేందర్ రెడ్డి గారి తండ్రి అకాల మరణం చెందినందున రాజేందర్ రెడ్డి గారిని గౌతమ్ పాఠశాల ఆవరణలో కలిసి పరామర్శించిన మరికల్ మండల అఖిలపక్ష యువ నాయకులు కోయిలకొండ రఘు, కర్లీ నిఖిల్, కూసురు రవి, గుండె నరేష్. తదితరులు పాల్గొన్నారు.**

## అంగన్వాడీ సెంటర్లో పాపను కర్రతో వాతలు పెట్టిన ఆయా

**● గర్షణకు దిగిన కుటుంబ సభ్యులు**





ఖమ్మం:ఫిబ్రవరి 13,(నగర నిజం బ్యూరో):అంగన్వాడీ కేంద్రానికి చదవు కోసం ఇరుగు కుషి అనే పాపను పంపితే చదువు చెప్పడం మాని పచ్చిబరెకతో వీపుపై వాతలు పడేవిదంగా కొట్టే హక్కు ఎవరిచ్చారు అంటూ బాధితురాలి తాత బండ్ల వెంకటనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన మనవరాలు స్థానిక గోపాలపూరం సెంటర్ 1 నందు చదుకునెందుకు పంపించగా ఆ సెంటర్ ఆయా ఖాసింబీ విచక్షణ రహితంగా పసి పాప అనికూడా చూడకుండా పచ్చిబరెకతో కొట్టడంతో వల్లంతా వాతలు పడి జర్వం తగిలందని ఆవేదన వ్యక్తం చేశారు. తన మనవరాలిని కొట్టిన ఆయా సెంటర్ టీచర్ లను తక్షణమే తొలగించాలని లేదంటే సెంటర్ లో చదువుకోవడానికి పిల్లలు రావడానికి బయపడతారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను దండించి బెత్తంతో కొట్టె హక్కు ఎవరిచ్చారని ఇటువంటి వారు పిల్లలకు చదువు చెప్పెందుకు పనికి రారని సంబంధిత శాఖ అధికారులు వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే అంగన్వాడీ సెంటర్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లోనే పరిస్థితి ఇలా ఉంటే జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిస్థితి ఎలాఉందో అర్థమవుతుందని ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించాలని కోరారు.

## ఫోన్ నెంబర్ ఉన్న ప్రతి ఒక్కరూ రూ.20 బాండు పత్రం ఇవ్వాల్సిందే



**● బాండు పత్రం ఇస్తేనే నెంబర్ కొనసాగింపు**

నారాయణపేట, ఫిబ్రవరి 13, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో గల సెల్ఫోన్ లబ్ధిదారులు ఫోన్ నెంబర్లు కొనసాగించాలంటే రూ,20 రూపాయల బాండ్ పేపర్ పై తమ పేరు, సెల్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి ఇవ్వాలని ఫోన్ల పలు కంపెనీల వారు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తమకున్న సెల్ఫోన్ నెంబర్లు కొనసాగించాలంటే తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని వివిధ కంపెనీల ఏజెంట్లు వివరించారు. సెల్ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు తెలిపిన వివరాల ప్రకారం బాండ్ పేపర్ తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని కంపెనీ అధికారులు కోరారు.

## జక్లేర్ గ్రామంలో 15న శివ స్వాముల మహా పడిపూజ



నారాయణపేట ఫిబ్రవరి 13, (నగర నిజం ):నారాయణ పేట జిల్లాలోని మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలో ఈనెల 15వ తేదీన మహాశివ పడిపూజ కార్యక్రమానికి శివ గురు స్వాములందరు కలిసి నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారిని పాల్గొనాలని కోరడం జరిగింది. ఇందులో భాగంగా భీంసేన్ గురుస్వామి ,కున్సేరాజు గారు,గురుస్వామి , శ్రీనివాస్ రెడ్డి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక నారాయణపేట జిల్లా శాఖఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ



నారాయణపేట, ఫిబ్రవరి 13, ( నగరనిజం ): నారాయణపేట జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్ లో జరిగిన విముక్తి రాజనీతి కవిత సంపుటి సమాజ్ వాది ఉద్యమ నేత అక్కల బాబు గౌడ్ గారు రచించిన పుస్తకాన్ని. బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. కె.రామాంజనేయులు గౌడ్ . లాంచింగ్ చేశారు.

**● ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

సమకాలీన రాజకీయ వ్యవస్థపై 77 ఏళ్ల స్వతంత్ర పాలనలో, 76 సంవత్సరాల రాజ్యాంగ అమలులో, రాజ్యాంగబద్ధంగా దేశ ప్రజలందరికీ, సామాజిక,ఆర్థిక రాజకీయ,సమానత్వం, రాష్ట్రంలోని 90% సబ్బండ జాతీప్రజలకు అందని ఎండమావి అయిన విషయమై, రచయిత అక్కల బాబుగౌడ్, తను రాసిన విముక్తి రాజనీతి కవితా సంపుటి, 28 కవితలలో ఓటు విలువ గురించి, అణచివేయబడ్డ వర్గాల ప్రజల రాజకీయ ఓటు చైతన్యం గురించి. సబ్బండ జాతులు రాజకీయ అధికారాన్ని సాధించే దిశగా, తన కవితలలో స్పష్టంగా సరలమైన భాషలో, లోతైన విషయ అవగాహనతో,నేటి రాజకీయ పరిస్థితులను, పాలనా విధానాలను అద్భుతంగా వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలందరికీ సమాన ప్రాతినిధ్యం లభించాలని, రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలన గురించి చక్కగా వివరించాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి. జి.రంగప్ప యాదవ్ . ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎం.లింగం గౌడ్ . నారాయణపేట జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ ముదిరాజు . రవికుమార్ . బి. లక్ష్మణ్ యాదవ్ .ముష్టి రాజు. గోవింద్ యాదవ్ . నరసింగప్ప . ఎం.నారాయణ . యాదయ్య గౌడ్ . డి. నరసింహులు బోయినపల్లి రాజు. తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కాలేజ్ అమ్మాయిల పోస్ట్‌కార్డ్ ఉద్యమం స్కూటీ గ్యారంటీపై నిరసన



ఖమ్మం:ఫిబ్రవరి 13,(నగర నిజం బ్యూరో )ఖమ్మం నేడు పలు ప్రాంతాల్లో కాలేజ్ అమ్మాయిలు పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'స్కూటీ గ్యారంటీ' ఇప్పటి వరకు అమలు చేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్లు పైబడిన యువతులకు ఉచిత స్కూటీ అందిస్తామని హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా ఈ హామీపై ఎలాంటి ప్రకటన లేకపోవడంతో కాలేజ్ అమ్మాయిలు నిరసన వ్యక్తం చేస్తున్నారు . ఈ నిరసనలో భాగంగా ప్రధాన పోస్టాఫీసులు , ప్రభుత్వ కార్యాలయాల వద్ద విద్యార్థినులు పోస్ట్‌కార్డులు పంపిస్తూ , తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు . ప్రభుత్వం వెంటనే తమ హామీని అమలు చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని విద్యార్థినులు హెచ్చరించారు . స్కూటీ గ్యారంటీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విద్యార్థినుల డిమాండ్.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి క్షమించరాని నేరం

**● బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం గౌడ సంఘం నాయకులు**



మొయినాబాద్ ఫిబ్రవరి 13 (నగర నిజం)మండల పరిధిలోని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ గారిని పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు పరామర్శించడం జరిగింది, చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ పై రామరాజ్యం సైన్యం పేరుతో దాడులకు పాల్పడడం క్షమించరాన్ని నేరమని మొయినాబాద్ మండల సంఘం సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగరాజన్ పై దాడికి పాల్పడ్డ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెనట్ల మల్లేష్ గౌడ్ గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దెంతి నరసింహ గౌడ్ మొయినాబాద్ మండలం గౌడ సంఘం ప్రెసిడెంట్ బసవపురం ఆంజనేయులు గౌడ్,చిలుకూరు అధ్యక్షులు సిద్దెంతిశభాష్ గౌడ్ చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ నుపరామర్శించారు. ఈ సందర్భంగా రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రామరాజ్యం సైన్యం పేరుతో దుండగులు చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడికి పాల్పడడం క్షమించరాని నేరం అన్నారు. ప్రభుత్వం దోషులను తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆలయాలపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు పాల్గొన్న వారిలో సురంగల్ అశోక్ గౌడ్ ,,ఎనకపల్లి సత్యనారాయణ గౌడ్, సురేష్ గౌడ్, అండపురం కృష్ణ గౌడ్, చిన్న మంగళారం విష్ణు గౌడ్, రెడ్డిపల్లి సర్పంచ్ కరుణాకర్ గౌడ్, హిమాయత్ నగర్ రాజు గౌడ్, అజిత్ నగర్ నరేందర్ గౌడ్, నాగిరెడ్డి గూడ అశోక్ గౌడ్, శ్రీరామగర్ పెద్ద మల్లేష్ గౌడ్, తోల్కట్ట మల్లేష్ గౌడ్, చాకలి గూడెం వెంకటేష్ గౌడ్, స్టేట్ యువజన విభాగ అధ్యక్షులు కౌకుంట్ల మల్లేష్ గౌడ్, పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది



# జేఈఈ మెయిన్స్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన దేవరకద్ర మైనార్టీ కళాశాల విద్యార్థి

**• అభినందనలు తెలియజేసిన కళాశాల సిబ్బంది మరియు దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజలు**




ఫిబ్రవరి 13,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్‌లో చదువుతున్న మహమ్మద్ సల్మాన్ జేఈఈ మెయిన్స్ పరీక్షలో 97.25 శాతంతో అద్భుతమైన విజయాన్ని సాధించాడు.దేవరకద్ర మున్సిపాలిటీకి చెందిన మహమ్మద్ సల్మాన్ తన కృషి,పట్టుదలతో ఈ గర్వించదగిన ఫలితాన్ని అందుకున్నాడు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెహ్మతుల్లా,టీచింగ్ స్టాఫ్ మహమ్మద్ సల్మాన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ విజయానికి మహమ్మద్ సల్మాన్ వ్యక్తిగత శ్రమతో పాటు కళాశాల అధ్యాపకులు, నిర్వహణా బృందం నిరంతర కృషి కూడా కారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహమ్మద్ సల్మాన్ ఇలాంటి విజయాలు సాధిస్తాడనే నమ్మకం వ్యక్తం చేశారు.తన విజయానికి తల్లిదండ్రులు,గురువులు,స్నేహితుల సహకారం ముఖ్యమని మహమ్మద్ సల్మాన్ వెల్లడించాడు.జేఈఈ మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న సమయంలో కాలేజ్ అధ్యాపకుల మార్గదర్శకం,తల్లిదండ్రుల అపారమైన మద్దతు వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని అతను తెలియజేసాడు. దేవరకద్ర మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు, అధ్యాపకులు కూడా మహమ్మద్ సల్మాన్ విజయం పై ఆనందం వ్యక్తం చేశారు.కళాశాల యాజమాన్యం భవిష్యత్తులోనూ విద్యార్థుల ఉత్తమ విద్యాభ్యాసం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ప్రకటించింది.

# యాదాద్రి భువనగిరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం




యాదాద్రి భువనగిరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు వేముల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంగం శివ, ఉపాధ్యక్షుడు వలిగొండ వలి ఆధ్వర్యం వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ, రజక నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు కింద రూ. 200 కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 36,000 కటింగ్ షాపులకు ఉచిత విద్యుత్తు సబ్సిడీ వర్తిస్తుందని, అయితే బకాయిలు చెల్లించకపోవడంతో కరెంట్ డిపార్ట్‌మెంట్ ఒత్తిడి తెస్తోందని తెలిపారు. గత సంవత్సరం నుండి రూ. 50 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.

**• ప్రత్యేక డిమాండ్లు:**

కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.50 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలి.అకస్మికంగా మరణించిన వారికి రూ. 5 లక్షల జీవిత బీమా అందించాలి.ఇతర కార్పొరేట్ సంస్థలు చొరబడకుండా ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి.నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి రూ. 1,000 కోట్లు నిధులు మంజూరు చేయాలి.ప్రతి వృత్తిదారునికి రూ. 10 లక్షల రుణం అందించాలి.మున్సిపల్ సెంటర్లలో దుకాణ సముదాయాలు ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణులకు దుకాణాల సౌకర్యం కల్పించాలి.ఇందిరమ్మ ఇండ్లలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక కేటాయింపులు చేయాలి.ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల రమేష్, రాష్ట్ర నాయకులు అన్నం దాస్ చంద్రశేఖర్, జంపాల రాజు, పయ్యావుల శ్రీనివాస్, వలిగొండ మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, రాష్ట్ర నాయకులు టి. శ్రీనివాస్, భువనగిరి హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, భువనగిరి టౌన్ అధ్యక్షుడు మహేందర్, సీనియర్ నాయకులు మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వృత్తిదారులు హాజరై, తమ సమస్యల పరిష్కారంపై చర్చించారు. సంఘం నాయకత్వం తమ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఎంపీడీవోలను ఆదేశించారు.

గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై సమీక్షించారు.

**• ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

జిల్లాలో ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కారాదని, అందుకు పూర్తి బాధ్యత అధికారులు వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను నాణ్యతతో కూడిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందుకు అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎంపిక ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన దగ్గర మరమ్మత్తులు పూర్తి చేసేందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవోలను కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 20 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళా యువతకు చేయూత సింగన బోయిన మల్లేశం




చౌటుప్పల్ ఫిబ్రవరి 13 (నగర నిజం) : ఉద్యోగ మేళా ద్వారానే యువతకు చేయూతని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాల ల అధికార ప్రతినిధి సింగన బోయిన మల్లేశం అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఉద్యోగాల్లో విజయం సాధించాలంటే నైపుణ్యాన్ని పెంచుకోవాలని యువతకు సూచించారు. అప్పటి కాలంలో ఉద్యోగం కోసం యువత కంపెనీల చుట్టూ తిరిగేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 10 కంపెనీలు పాల్గొనగా 90 మంది విద్యార్థులు జాబ్ మేళాను వినియోగించుకున్నారు. ఇందులో 15 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాబ్ మేళాను ఏర్పాటుచేసిన కళాశాల యాజమాన్యాన్ని, కంపెనీ ప్రతినిధులు జోసెఫ్ రెడ్డి, నవీన్ రెడ్డి, సందీప్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, ఉమ్మడి నల్గొండ జిల్లా జెయింట్ సెక్రెటరీ మధిర మల్లేశం, జిల్లా సభ్యులు వెంకట్ రాజు, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం బి పూజ, డి పూజ ,బి శ్వేత ,ఎం సంధ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



చౌటుప్పల్ ఫిబ్రవరి 13 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అంగీకారం తో పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ గా సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి ని నియమించడం జరిగింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస పాలనతో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీ నుంచి గుత్త బాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు .ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, మెట్టు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆల్మస్ పేట కృష్ణ, సీనియర్ నాయకులు కోర్పురి లింగయ్య, డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం, బోదాసు వెంకటయ్య, నీల శేఖర్, గంగదేవి రమేష్, లింగస్వామి,శంకర్, యువజన విభాగం అధ్యక్షులు కట్ట రంగనాథ్, కోర్పూరి గణేష్, దొడ్డి గణేష్, సందీప్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# -కొడావత్ కుటుంబంతో మాకు ప్రాణ హాని ఉంది- శంషాబాద్ మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్






**• మదనపల్లి బైపాస్ రోడ్డులో వ్యవసాయ భూమి విషయమై మోహన్ నాయక్ - కొడావత్ కుటుంబ సభ్యుల మధ్యన ఘర్షణ**

**• పొలంలోని చెట్లు నరికివేత**

**• ఇరు వర్గాల ఘర్షణతో ఉద్రిక్తత**

**• తమ భూములను కొడావత్ కుటుంబం దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారంటున్న మోహన్ నాయక్**

**• రక్షణ కల్పించాలని పోలీసులు రెవెన్యూ అధికారులకు మోహన్ నాయక్ వినతి**

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మేకల బండ తండాకు చెందిన కొడావత్ కుటుంబ సభ్యుల నుండి తమకు ప్రాణహాని ఉందని శంషాబాద్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల క్రితం తమ భూములను ఇతరులకు అమ్ముకున్న కొడావత్ కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా తమ భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడావత్ కుటుంబ సభ్యుల నుండి తమకు రక్షణ కల్పించాలని శంషాబాద్ పోలీసులతో పాటు రెవెన్యూ అధికారులకు మోహన్ నాయక్ కుటుంబ విజ్ఞప్తి చేసింది. మరోవైపు మదనపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న వివాదాస్పద భూముల వద్ద ఇరు వర్గాల మధ్యన ఘర్షణ చోటు చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.ఈ నేపథ్యంలో గురువారం నాడు మదనపల్లి వద్ద మీడియా సమావేశంలో మాట్లాడినమోహన్ నాయక్....కొడావత్ కుటుంబ సభ్యుల నుండి తమకు ప్రాణహని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోహన్ నాయక్ కథనం ప్రకారం...రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి బైపాస్ రోడ్డులో సర్వే నంబర్లు 50/68,50/29,50/20 లో మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ కుటుంబానికి సుమారు 8.5 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. ఈ మేరకు మోహన్ నాయక్ కుటుంబ సభ్యులు ఇక్కడ వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు.అయితే ఇట్టి వ్యవసాయ భూములకు సంబంధించి ఇటు నీలా మోహన్ నాయక్, అటు మేకల బండ తండాకు చెందిన కొడావత్ రవి నాయక్, కొడావత్ ఉమ్లా నాయక్, కొడావత్ రాజు నాయక్, కొడావత్ లాలూ నాయక్, కొడావత్ విజయ్ నాయక్ కుటుంబ సభ్యులకు మధ్యన గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. మోహన్ నాయక్ కుటుంబం ఆధీనంలో ఉన్న భూములు తమవని కొడావత్ కుటుంబ సభ్యులు వాదిస్తున్నారు. ఈ విషయంలో అనేకమార్లు రెండు కుటుంబాల మధ్యన ఘర్షణ చోటుచేసుకుంది. అయితే కొడావత్ కుటుంబ సభ్యులు 20 ఏళ్ల క్రితమే వారి భూములను వేరే వ్యక్తులకు అమ్మేశారని మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ స్పష్టం చేశారు. అయితే కొడావత్ కుటుంబ సభ్యులు అమ్ముకున్న భూములతో తమ భూములకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. తమ కుటుంబం మదనపల్లి పాత తండాకు చెందిన పాత్లావత్ లింబియా, శంకర్ కుటుంబ సభ్యుల నుండి 2 ఎకరాలు, రాజేష్ జైన్ వద్ద 2.5 ఎకరాలు, సర్వే నంబర్ 50/20 లో ముఖేష్ అనే వ్యక్తి నుండి 5 ఎకరాలు చొప్పున భూములు కొనుగోలు చేయడం జరిగిందని నీలా మోహన్ నాయక్ స్పష్టం చేశారు. ఈ మేరకు తాము అట్టి భూముల్లో గత కొన్నేళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. అయితే వేరే వ్యక్తులకు భూములు అమ్ముకున్న కొడావత్ కుటుంబ సభ్యులు గత కొంతకాలంగా దౌర్జన్యంగా తన భూములను ఆక్రమించుకోవడానికి తమపై భౌతిక దాడులకు దిగుతున్నారని నీలా మోహన్ నాయక్ ఆరోపించారు. అమ్ముకున్న భూములకు సంబంధించి తరచూ బ్లాక్ మేలింగ్ కు దిగుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.ఈ తరుణంలో గత ఆగస్టు మాసంలో సైతం వందలాదిమంది తమ వ్యవసాయ పొలంలో పంట పొలాన్ని ధ్వంసం చేసి తమ కుటుంబం సభ్యుల పై భౌతిక దాడులకు పాల్పడ్డారని నీలా మోహన్ నాయక్ వెల్లడించారు. ఈ విషయమై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. తరచూ ఇలాగే దాడులకు దిగుతుండడంతో రక్షణ కోసం తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించి కోర్టు ద్వారా రక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. తాజాగా గురువారం నాడు మరోసారి కొడావత్ కొడావత్ రవి నాయక్, కొడావత్ ఉమ్లా నాయక్, కొడావత్ రాజు నాయక్, కొడావత్ లాలూ నాయక్, కొడావత్ విజయ్ నాయక్ కుటుంబాలకు చెందిన దాదాపు 100 మంది తమ వ్యవసాయ పొలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి చెట్లను నరికి వేశారని, పంటపొలాన్ని ధ్వంసం చేశారని మోహన్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు శంషాబాద్ పోలీసులు నాశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ తరుణంలో తమను చంపేస్తామంటూ ప్రత్యర్థి కొడావత్ కుటుంబ సభ్యులు హెచ్చరిస్తున్నారని మోహన్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. కొడావత్ కుటుంబ సభ్యుల నుండి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొడావత్ కుటుంబ సభ్యుల నుండి తమకు రక్షణ కల్పించాలని ఆయన ఇటు పోలీసులు అటు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**• రాజకీయ కుట్రతోనే కొడావత్ కుటుంబం దాడులకు దిగుతోంది - మోహన్ నాయక్**

రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వ లేకనే కొడావత్ రవి నాయక్, కొడావత్ ఉమ్లా నాయక్, కొడావత్ రాజు నాయక్, కొడావత్ లాలూ నాయక్, కొడావత్ విజయ్ నాయక్ కుటుంబ సభ్యులు తరచూ తమపై దాడులకు పాల్పడుతున్నారని మోహన్ నాయక్ ఆరోపించారు. రవి నాయక్ కు వైస్ ఎంపీపీ పదవి దక్కలేదనే అక్కసుతో తమ కుటుంబం పై బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

**• రెవెన్యూ అధికారులు భూముల సర్వే చేపట్టి మాకు న్యాయం చేయాలి - మోహన్ నాయక్**

శంషాబాద్ మండలం లోని మదనపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న వివాదాస్పద భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు తక్షణమే కల్పించుకొని సర్వే జరిపించాలని మోహన్ నాయక్ విజ్ఞప్తి చేశారు. భూముల సర్వే చేపట్టి ఎవరి భూములు ఎక్కడ ఉన్నాయో లెక్క తేల్చాలని ఆయన కోరారు. అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయకపోతే తమ కుటుంబానికి కొడావత్ కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉందని మోహన్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు.





Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బన్సల్ కాలేజ్ రికార్డుల మోత




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి13 నగర నిజం :జేఈఈ మెయిన్స్ లాంటి కఠిన తరమైన పరీక్షల్లో బన్సల్ క్లాసెస్ హైదరాబాద్ విద్యార్థులు సరికొత్త రికార్డులు సృష్టించారు. ఇటీవల విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో బన్సర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు వారిలో వేదాంత్ సరోఫ్ 99.84%, వైభవ్ శివాలె 99.71%, అరూప్ సర్కార్ 99.21%, చింతపట్ల విశాల్ బాబు 96.5%, ఉత్తీర్ణత సాధించి, టాపర్ గా నిలిచారు.ఈ సందర్భంగా బన్సల్ కాలేజీ బృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చి కళాశాల యాజమాన్యం ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నల్లగోని రమేష్ మాట్లాడుతూ, తాము నాణ్యత గల విద్యతోపాటు ఒత్తిడి లేని విద్యను అందించడంలో ఎల్లప్పుడూ తాము ముందంజలో ఉంటామని ఈ జె ఈ ఈ ఫలితాలు నిదర్శనం అని చెప్పారు. ఉత్తమమైన ఇంజనీర్లను మరియు డాక్టర్లను, మన దేశానికి అందించే ఏకైక సంస్థ బన్సల్ క్లాసెస్ హైదరాబాద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జీఎం మామిడి నరేష్ రెడ్డి, డీన్ శ్వేతా నాయుడు, ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరనిజం ఎఫెక్ట్

- తూప్రాన్ మున్సిపాలిటీలో నీ వైన్స్, హెూటల్లో ఆహార పదార్థాలు నాణ్యత లోపం పై స్పందించిన అధికారులు.
- రాఘవేంద్ర హెూటల్ యజమానికి పది వేల జరిమానను



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీలో నీ వైన్స్, హెూటల్లో ఆహార పదార్థాలు నాణ్యత లోపం పై స్పందించిన అధికారులు. కల్తీ ఆహారంతో పలువురు మరణిస్తున్నారని కథనంతో స్పందించిన అధికారులు.మున్సిపల్ కేంద్రంలోని బైపాస్ లోని రాఘవేంద్ర హెూటల్ లో దుర్వాసనతో కూడిన దోషను కస్టమర్లకు సప్లై చేయడంతో గమనించిన కస్టమర్ దుర్వాసన వస్తుందని పలు మార్లు చెప్పిన హెూటల్ సిబ్బంది పట్టించుకోక పోవడంతో మున్సిపల్ కమిషనర్ కు సమాచారం చేరవేయడం జరిగింది ఇందుకుగాను మున్సిపల్ మేనేజర్ రఘువరన్ రాఘవేంద్ర హెూటల్ వద్దకు వెళ్లి దోషను పరిశీలించగా దుర్వాసన వస్తుందని నిర్ధారణ చేశారు. దుర్వాసనతో కూడిన దోష ను సప్లై చేయడంతో హెూటల్ యజమానికి పది వేల జరిమానను అధికారికంగా విధించడం జరిగింది. ఇందులో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తా

- పులిమామిడి శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కేఎల్ఆర్



మహేశ్వరం ఫిబ్రవరి 13 (నగరనిజం)శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికోసం తాను మరింత కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, అనంతరం ఆలయ పండితులు కేఎల్ఆర్ కు సాదరంగా ఆహ్వానం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ అక్కన్న మాదన్న కాలంనాటి పురాతనమైనటువంటి శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయం ఎంతో అద్భుతంగా వెలిసిందని ఆయన కొనియాడారు. ఆలయ అభివృద్ధి కోసం తను నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి బొక్క జంగారెడ్డి సభావట్ కృష్ణ నాయక్, వత్తుల రఘుపతి, ఎండి అఫ్జల్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ మునగాల రమేష్ చారి, బుక్క పాండురంగ రెడ్డి, వత్తుల నారాయణ, పాపగల రవీందర్, బుక్క మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా అవగాహన కల్పించిన తూప్రాన్ ఆర్డీవో. జయచంద్రారెడ్డి



మెదక్ బ్యూరో /నగర నిజం :తూప్రాన్, ఫిబ్రవరి 13 తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజున సాధారణ ఎన్నికలు గ్రామ పంచాయతీ-2025కు సంబంధించి తూప్రాన్ డివిజన్ పరిధిలోని మనోహరాబాద్, నార్సింగి, మాసాయిపేట, వెల్దుర్తి, చేగుంట, తూప్రాన్ మండలాలకు -స్టేజ్ -2 రిటర్నింగ్ అధికారులకి శిక్షణ కార్యక్రమన్ని తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసి నిర్వ హించినారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ సమయంలో ఎలాంటి ఒడిదుడుకులు గాని ఇబ్బందులు గాని రాకుండా తగు సూచనల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది ఇందులో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ కనకమామిడి సంగమేశ్వర దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం





మొయినాబాద్,13(నగర నిజం): మామిడి తోరణాలు, పూల మాలలు, శివపార్వతుల కళ్యాణ మండపం కన్నుల పండుగ వేదిక కనకమామిడి సంగమేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని వేదపండితులు కమనీయంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ సమీపంలో గల సంగమేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని వేదపండితులు, పూజారులు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వేలాధి మంది పాల్గొనడంతో కనకమామిడి సంగమేశ్వర దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా పూజారులు, వేదపండితులు గణపతి పూజ నిర్వహించి గర్భగుడిలో శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మండపంలో శివపార్వతులకు కళ్యాణ మహెూత్సవాన్ని మంత్రోచరణల మధ్య వైభవంగా నిర్వహించడంతో భక్తులు కనువిందుగా తిలకించారు. స్వామి వారికి కన్యాదానంతో మొదలుకోని తాళి భక్తులకు మహామంగళ హారతి నిర్వహించి ఆనందింపజేశారు. శివపార్వతులకు వేదపండితులు, పూజారులు నూతన వస్త్రాలు, పూలు, తాళి సమర్పించగా ముత్యాల తలంబ్రాలను ముర్తుజాగూడ గ్రామానికి చెందిన విక్రమ్ రెడ్డి దంపతులు స్వామి వారికి సమర్పించారు. దీంతో కళ్యాణం కమనీయం రమనీయంగా కనకమామిడి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం వైభవంగా సాగింది. దీంతో ఈ సంగమేశ్వర దేవాలయానికి కళ్యాణ మహెూత్సవానికి సందర్శించిన భక్తులకు ఆలయ పూజారులు, వేదపండితులు, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు ఎలాంటి సమస్యలు లేకుండా. నిర్వహించారు.

## ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో నగర నిజం,13 ఫిబ్రవరి-2025 ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పార్కింగ్ ప్రణాళికపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతరలో పార్కింగ్ ఏర్పాట్ల ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా జాతర నిర్వహణ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మూడు రోజులు పార్కింగ్ నిర్వహణ పకడ్బందీగా జాతర చర్యలు చేపడుతున్నామన్నారు. జాతరలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి గ్రామపంచాయతీ ద్వారా. చర్యలు తీసుకుంటున్నామన్నారు . క్షేత్రస్థాయిలో ఏడుపాయల జాతర నిర్వహణ ప్రదేశాలను అధికారులు పరిశీలించుకుని లోటు పాట్లను సవరించుకొని , పగడ్బందీగా జాతర నిర్వహించాలన్నారు.అనంతరం వనదుర్గ అమ్మవారి జాతర నిర్వహణ వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏడుపాయల టెంపుల్ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత పోలీస్, దేవాదాయ , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం :ఫిబ్రవరి 13,(నగర నిజం ):నేలకొండపల్లి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండల చెన్నారం గ్రామంలో ఇటివల జరిగిన చింత నిప్పు సైదులు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.మండల కేంద్రంలో ఓ టీ షాప్ ని ప్రారంభించారు. పాలడుగు పూర్ణచందర్ రావు ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం :ఫిబ్రవరి 13,(నగర నిజం ):నేలకొండపల్లి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండల చెన్నారం గ్రామంలో ఇటివల జరిగిన చింత నిప్పు సైదులు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.మండల కేంద్రంలో ఓ టీ షాప్ ని ప్రారంభించారు. పాలడుగు పూర్ణచందర్ రావు ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) : అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక అన్నారు. జాతీయ సేవా పథకం, నెహ్రూ యువకేంద్ర రంగారెడ్డి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు విజిలెన్స్ అంశంపై అవగాహనా కార్యక్రమము, పోటీలు నిర్వహించారు. యువజన అధికారి ఈసయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధికలు మాట్లాడుతూ... అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జాతీయ సేవాపతక బాలుర ప్రోగ్రాం అధికారి డా.చింతల రాకేశ్ భవాని విజిలెన్స్ కు సంబందించిన ప్రతిజ్ఞను అందరిచే చేయిస్తూ పారదర్శక సమాజం రావాలని కోరారు. వక్తృత్వ విభాగంలో నిర్వహించిన పోటీలలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులు పొందిన విద్యార్థులు పూజిత, నితిన్, సంతోష్ లకు మెమెంటోలు అందజేశారు. సమన్వయకర్తగా ప్రోగ్రాం అధికారి డా.రమేశ్, వందన సమర్పణ డా.చింతల రాకేశ్ భవానిలు వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సురేశ్, ప్రోగ్రాం అధికారులు డా.రచన, సుధాకర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ గా వరకాల విజయకుమారి





ఖమ్మం : ఫిబ్రవరి13, (నగర నిజం బ్యూరో)అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ గా ఖమ్మం పట్టణం లెనిన్ నగర్ వాస్తవ్యురాలు వరకాల విజయకుమారిని నిమించారు. అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ చైర్మన్ షేక్ గౌస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ సిరిపురపు అర్జున్ విజయకుమారికి నియామక పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించినందుకు,జాతీయ చైర్మన్ గౌస్ గారికి, రాష్ట్ర వైస్ ఛైర్మన్ అర్జున్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.మానవ హక్కులకు భంగం జరగకుండా కాపాడి సమస్యలను పరిష్కరించడానికై కృషి చేస్తానని తెలిపారు.

## పారిశ్రామిక వాడకు భూమిలిచ్చే రైతులకు ఓకే దాఫాలో నష్టపరిహారం

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 నగర నిజం : వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పరిధిలో గల గ్రామ పరిసరాలలో పారిశ్రామిక వాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో నష్ట పరిహారాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం అసైన్డ్ భూములకు సంబంధించిన దుద్యాల్ మండలం లగచర్ల గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు చెక్కుల రూపంలో నష్టపరిహారంతో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను కేటాయించడం జరుగుతుందన్నారు.భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు, రైతుల సూచనలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. లగచెర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 102 లో 36 మంది రైతులకు సంబంధించిన 58 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి సర్వే నెంబర్ భూమిలో 5 మంది రైతులు మరణించగా వారి వారసులుగా సోమవారంలోగా సమ్మతి పత్రాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఎకరానికి 20 లక్షలు, ఎకరానికి 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, లగచెర్ల రైతులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా ఐలయ్య గౌడ్ ను కలిసిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13,( నగర నిజం):ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా ఐలయ్య గౌడ్ ని గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ని మాజీ కౌన్సిలర్ గూడా వరమ్మ కార్యాలయంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఈనెల 23వ తేదీ ఆదివారం నాడు కొంపల్లి హైందక్ గౌరీక్ కన్వెన్షన్ లో జరిగే తమ కూతురు వివాహానికి, వివాహ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మరియు వారి శ్రీమతి శివరాత్రి మంగ. అనంతరం గూడా ఐలయ్య గౌడ్ స్పందించి తప్పకుండా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తానని తెలిపారు.

# జపాన్ సకురా ప్రోగ్రామ్ నారాయణపేట జిల్లా శివకుమార్ రెడ్డి ఎంపిక






నారాయణపేట ఫిబ్రవరి13,( నగర నిజం ): ఢిల్లీ లో ప్రగతి మైదాన్ లో జరిగిన జాతీయ స్థాయి ఇన్స్పైర్ – మనకు అవార్డ్స్ – 2024-25 వైజ్ఞానిక ప్రదర్శనలో నారాయణపేట జిల్లాకు చెందిన పాజెక్ట్ సకుర జపాన్ కు ఎంపికైంది.జాతీయ స్థాయిలో మొత్తం 137 ప్రాజెక్టులలో ఎంపిక అయినవి.తెలంగాణ రాష్ట్రం నుండి 4 ప్రాజెక్టులు ఎంపిక కాగా మన నారాయణపేట జిల్లా నుండి ఒక ప్రాజెక్టు ఎంపిక కావడం గర్వకారణం.నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలమునకు చెందిన(బాయ్ ) దామరగిద్ద పాఠశాలకు చెందిన శివారెడ్డి విద్యార్థి తన గైడ్ టీచర్ జరీనా బేగం సహాయంతో రూపొందించిన ప్రాజెక్టు సెప్టెంబర్ 2024 ఢిల్లీ లో జరిగిన ఇన్స్పైర్ జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొని ఈ ఘనత సాధించారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్ తెలియజేస్తూ నారాయణపేట జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారిగా ఈ అరుదైన అవకాశం రావడం జిల్లాకు పేరు తేవడం జరిగింది.జిల్లాలో అందరినీ ప్రోత్సహిస్తున్నాము ఇక ముందు కూడా జిల్లాలో వినూత్న కార్యక్రమాలు చేపడతాం మరియు అభినందించడం జరిగింది జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ జిల్లా విద్యాశాఖ కార్యాలయ సెక్టరాల్ అధికారులు విద్య సాగర్,శ్రీనివాస్,రాజేందర్,నాగార్జున రెడ్డి, నర్మదా, ఏం డి ఏం ఇన్చార్జి. యాదయ్య జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ,గురుకుల డి సి ఓ యాదమ్మ, సివి రామన్ సైన్స్ ఫోరం ప్రెసిడెంట్ కనకప్ప జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లాలోని అందరూ ఉపాధ్యాయులు విద్యార్థిని గైడ్ టీచర్ ని అభినందించడం జరిగింది.

# అత్తాపూర్ సీఐగా నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టిన సీఐ

- రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న సీఐ నాగేశ్వరరావు



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు సీఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ లో నాగేశ్వరరావు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ (డీఐ)గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు.అదేవిధంగా అత్తాపూర్ లో ఇప్పటివరకు సీఐ గా కొనసాగుతూ వచ్చిన వెంకటరామిరెడ్డి ని హెచ్ఎండిఏకు బదిలీ చేసిన ప్రభుత్వం నాగేశ్వరరావును అత్తాపూర్ నూతన ఇన్స్పెక్టర్ కు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో అత్తాపూర్ నూతన ఇన్స్పెక్టర్ గా నాగేశ్వరరావు గురువారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ను ఆయన కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో నూతన సీఐ గా నియమితులైన నాగేశ్వరరావుకు ఏసీపీ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# నార్సింగి పోలీసుల కస్టడీకి మస్తాన్ సాయి

- రెండు రోజుల కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం
- మస్తాన్ సాయిని చంచల్ గూడ జైలు నుండి నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు
- రెండు రోజులపాటు మస్తాన్ సాయిని విచారించనున్న పోలీసులు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13(నగరనిజం ప్రతినిధి):లావణ్య ఎపిసోడ్ లో పోలీసులకు పట్టుబడి జైలులో ఉన్న మస్తాన్ సాయి ని నార్సింగి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. మస్తాన్ సాయిని రెండు రోజులపాటు విచారించడానికి రాజేంద్రనగర్ న్యాయస్థానం అనుమతి ఇవ్వడంతో గురువారం నాడు నార్సింగి పోలీసులు ఆయుధం కస్టడీకి తీసుకున్నారు. ఈ మేరకు చంచల్ గూడ జైలు నుండి నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మస్తాన్ సాయి అమ్మాయిలకు డ్రగ్స్ ఇచ్చి మత్తు లోకి జారుకున్నాక వారి న్యూడ్ వీడియోలు, ఫోటోలు తీసి బెదిరిస్తూ లైంగిక దాడులకు పాల్పడ్డాడని లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దాదాపు 300 మంది అమ్మాయిల జీవితాలతో మస్తాన్ సాయి ఆడుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన లావణ్య ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలను పోలీసులకు సమర్పించింది. లావణ్య నుండి హార్డ్ డిస్క్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.... ఈ కేసును మరింత లోతుగా విచారించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. హార్డ్ డిస్క్ ఓపెన్ చేస్తే అందులో మస్తాన్ సాయి సాగించిన అరాచకాలు మరిన్ని వెలుగు చూసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రధానంగా మస్తాన్ సాయి డ్రగ్స్ ఎక్కడినుండి తెచ్చాడు, ఇతనితో ఇంకా ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయి, ఎంతమంది అమ్మాయిలపై అఘాయిత్యాలు సాగించాడు అనే కోణంలో నార్సింగి పోలీసులు సమగ్ర దర్యాప్తు సాగించనున్నారు. వీటన్నింటిపై విచారించడానికి మస్తాన్ సాయిని ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే పోలీసుల పిటిషన్ విచారణకు స్వీకరించిన రాజేంద్రనగర్ న్యాయస్థానం.... రెండు రోజులపాటు మస్తాన్ సాయిని విచారించడానికి కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం పోలీసులు మస్తాన్ సాయిని జైలు నుండి కస్టడీకి తీసుకొని నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కోర్టు ఆదేశాల ప్రకారం రెండు రోజుల పాటు పోలీసులు మస్తాన్ సాయిని విచారించి మరిన్ని వివరాలు రాబట్టనున్నారు. లావణ్య సమర్పించిన హార్డ్ డిస్క్ ఓపెన్ చేస్తే మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# హయత్ నగర్‌లో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

### నేడు నుండి ఫిబ్రవరి 16వ తేదీ వరకు



హయత్ నగర్ / నగర నిజం: హయత్ నగర్‌లో మండల ఆఫీస్ అవరణంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నేటి నుండి ఫిబ్రవరి 16వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు మరియు ఇతర శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించనున్నారు.శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యావచనం, రక్షా బంధనం, పంచయోగ్య ప్రాశనం, యాగశాల ప్రవేశం, పృథ్విగ్రహణం, గంటాపారాధనలతో మహెూత్సవం ప్రారంభమైంది. సాయంత్రం నాలుగు గంటల నుండి మంటపు పూజలు, హెూమాలు, అగ్ని ప్రతిష్ట, జలదివాసం, క్షీరాధి నివాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద విగ్రహ వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు చుట్టుపక్కల కాలనీల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామికీ ఘనంగా పూజలు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణపేట,ఫిబ్రవరి 13, (నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు శరణు శంకరసిద్దాలింగ మహారాజ్ జాతర మహెూత్సవాల సందర్భంగా గౌరవ మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి గారు విచ్చేశారు. వారికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని, అనంతరం ఎమ్మెల్యే గారికి వేదాశీర్వచనం తీర్థప్రసాదాలతో ఆశీర్వదించి, శాలువాతో సత్కరించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకులు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు, మఠం భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామికీ ఘనంగా పూజలు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి









నారాయణపేట,ఫిబ్రవరి 13, (నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు శరణు శంకరసిద్దాలింగ మహారాజ్ జాతర మహెూత్సవాల సందర్భంగా గౌరవ మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి గారు విచ్చేశారు. వారికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని, అనంతరం ఎమ్మెల్యే గారికి వేదాశీర్వచనం తీర్థప్రసాదాలతో ఆశీర్వదించి, శాలువాతో సత్కరించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకులు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు, మఠం భక్తులు పాల్గొన్నారు.

# కులగణన రీసర్వే బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమ ఫలితమే

- సర్వేలో పాల్గొనని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- బీసీ సంఘం "సర్వే చేసే సిబ్బందికి" సహకరిస్తుంది
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 13 :::రాష్ట్రంలో మరోసారి కులగణన సర్వే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు.

గతవారం రాష్ట్రంలో జరిగిన కుల గణన సర్వేను ప్రభుత్వం విడుదల చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో సర్వే జరగలేదని రాష్ట్రంలోని అనేక బీసీ సంఘాలు, మేధావులు నిరసన వ్యక్తం చేశారు ముఖ్యంగా జాతీయ అధ్యక్షులుఆర్. కృష్ణయ్య సర్వేను పూర్తిగా వ్యతిరేకిస్తూ రీ – సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందుకు అనుగుణంగా ఈనెల 16 నుండి 28 వరకు కుల గణన సర్వే నిర్వాహనకు ప్రభుత్వం అవకాశం కల్పించడం స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధతకు మార్చ్ మొదటి వారంలో అసెంబ్లీలో చట్టం చేయాలని నిర్ణయించడాని స్వాగతిస్తున్నామని అన్నారు.ఇప్పటి వరకు కుల గణనలో పాల్గొనని బీసీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేసే సర్వే సిబ్బందికి బీసీ సంఘం పూర్తి సహకారం అందిస్తుందని రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షకూర్, తాండూర్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు అనిత,రాము, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఇబ్రహీంపట్నంలో మాస్టర్ మైండ్ స్కూల్ ప్రారంభం





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) : అతి తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు స్కూల్ యాజమాన్యం కృషి చేయాలన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన మాస్టర్ మైండ్ స్కూల్ ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలన్నారు. విద్య వ్యాపారం కాకుండా చూడాలన్నారు. మానవతా దృక్పథంతో విద్యార్థులకు సేవలను అందించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించాలన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల చక్కటి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. విద్యార్థులను పాఠశాల దశ నుండే సక్రమమైన దారిలో పెట్టలన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల మన్ననలు పొందాలన్నారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తును అందించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయుల బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూధన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, మాజీ వైస్ చైర్మన్ బర్ల మంగ, మాజీ కౌన్సిలర్ ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి, ఎస్వీ ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ మంచిరెడ్డి నరసింహారెడ్డి, స్కూల్ చైర్మన్ రాజు సంగని, స్కూల్ యాజమాన్యం మొద్దు కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశ్ కుమార్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి ప్రతాప్ అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందుతాయని చెప్పారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. నిరుపేదలకు అన్యాయం జరగకుండా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలను ఆయన కోరారు.

# శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత



మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండాలో 15-02-2025 రోజున జరగనున్న శ్రీ సంత్ సేవాలాల్ 286వ జన్మదినోత్సవ వేడుకలకు మహేశ్వరం నియోజకవర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారిని ఆహ్వానిస్తూ మహేశ్వరం మండల బంజార నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు ఈశ్వర్ నాయక్, మాజి మండల పరిషత్ అధ్యక్షుడు అంద్య నాయక్, మహేశ్వరం మండల అనుసూచిత గిరిజన విభాగ మాజి అధ్యక్షుడు రాజు నాయక్, అలాగే పాండు నాయక్, సేవ్యా నాయక్, గోపాల్ నాయక్, దస్రు నాయక్, మున్నా నాయక్, రాము నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, వేముల నాయక్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పందుల వెంకటేష్ గౌడ్, కళ్యాణ్, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# వేముల స్వాతి అమరేందర్ రెడ్డికి కాలనీ వాసుల సన్మానం

- భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్ష
- తాజా మాజీ కౌన్సిలర్ కు వెల్లువెత్తుతున్న సన్మానాలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు మునగనూర్ తాజా మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి 5 సంవత్సరాలు కౌన్సిలర్ గా దిగ్విజయంగా పూర్తి చేసుకున్న తరుణంలో గురువారం యాదాద్రినగర్, పలు కాలనీల వాసులు, వార్డు ప్రజలు తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని తాజా మాజీ కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 5 సంవత్సరాలలో 15 వ వార్డును రూపురేఖలు మార్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిల సహకారంతో కోట్ల నిధుల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను సంపూర్ణంగా పూర్తి చేసినట్లు వివరించారు. 5 సంవత్సరాలు కాలనీలలోని, వార్డులో ఆప్యాయతతో ఎంతో ప్రేమనురాగాలతో మెలిగే వారని గుర్తు చేశారు. 15 వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ సేవలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారు చూపిన ప్రతిభ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమపై ఎంతో అభిమానంతో వచ్చిన యాదాద్రినగర్ కాలనీ వాసులకు తాజా మాజీ కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో కాలనీ అధ్యక్షులు సిద్ధి రాములు, ప్రధాన కార్యదర్శి చందూ నాయక్, ఉపాధ్యక్షులు అశోక్, రామచారి, కమిటీ సభ్యులు కిరణ్, లక్ష్మణచారి, నాగరాజు, శ్రీను, నారాయణ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగయ్య పల్లె - చెట్లగౌరారం లో మల్టీ స్పెషలలిటీ వైద్య సేవ శిబిరం



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్: రంగయ్య పల్లె - చెట్లగౌరారం లో గల ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ వారు సిఎస్ఆర్ లో భాగంగా మెడినోవా హాస్పిటల్స్, కొంపల్లి సౌజన్యంతో రంగయ్యపల్లిలో ఏర్పాటు చేయనటువంటి మల్టీ స్పెషలలిటీ సేవ శిబిరం నందు అన్నీ రకాల మల్టీ స్పెషలలిటీ వైద్య సేవలకు డాక్టర్స్ చెకప్ చేసి అవసరరం అయ్యానమేరకు మందులు అందచేసాయు, ఈ శిబిరంలో సుమారు 150 మంది వరకు టీటీట్మెంట్ పొందారు, ఈ కార్యక్రమానికి కంపెనీ %+వీ% నిశంత్ పాలుగోని మాట్లాడుతూ, పెద్ద ఎత్తున ప్రజలు భాగ్యసోమ్యం కావడం మా పై మరింత బాధ్యత పెయించేనది అని తెలియపరిచారు, తో పాటు సంస్థ ఇతర ప్రతినిధిలు రాజకుమార్, పాషా మరియు ఇతర ఉద్యగులు, ప్రజలు పాల్గొగున్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన పట్నం బీఆర్ఎస్ నేతలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) : మేడ్చల్ - మల్కాజూగిరి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, బీఆర్ఎస్ నేతలు తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విషయాలను,పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేలా పనిచేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ స్థితిగతులపై శంభీపూర్ రాజుతో వారు అభిప్రాయపడ్డారు. ఇప్పటికీ గ్రామాల్లో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల ఆదరణ ఖాయం అన్నారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. తనపై ఎంతో అభిమానంతో వచ్చిన ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ నేతలను ఆయన అభినంధించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో బీఆర్ఎస్ యువనాయకులు తాళ్ళ అఖిలేష్ గౌడ్, సాయిగౌడ్, తదితరులున్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

- పీఆర్టీయూ మండల అధ్యక్షులు వరకాల పరమేష్
- ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డికి వినతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) : గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షులు వరకాల పరమేశ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో 15 కోట్ల మంది, రాష్ట్రంలో 40 లక్షల మంది లంబాడీలు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్ జయంతికి ఐచ్ఛిక సెలవుదినం ఇచ్చిందని, అయితే దీనిని ప్రత్యేక సెలవుగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలని, అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ.50 కోట్లను విడుదల చేయాలని కోరారు. సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. ప్రతి సంవత్సరం గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీని రద్దు చేసేంత వరకు పోరాటం

- నిషేధిత జాబితా నుండి వెంటనే తొలగించాలి
- క్రయవిక్రయాలకు రైతులను అవకాశం కల్పించాలి
- భూ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి
- ప్రభుత్వానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 ( నగరనిజం ) : ఫార్మాసిటీని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, రద్దు చేసేంత వరకు పోరాడుతామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫార్మాసిటీ భూ కుంభకోణంలో వెంటనే సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. కోర్టు నిబంధనలు అతిక్రమించి భూ సేకరణ చేయడం ఏంటని ప్రశ్నించారు. గురువారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫార్మాసిటీ వస్తే ఇక్కడి ప్రాంతం అంత కలుషితం అవుతుందని అన్నారు. కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీలు, కంపెనీలు తేవద్దని ప్రభుత్వానికి సూచించారు. ఫార్మాసిటీని తీసుకువచ్చి పేదల బ్రతుకులను రోడ్డుపాలు చేయొద్దని అన్నారు. పేద ప్రజల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే మాట మారుస్తారా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అన్ని విధాల మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం సేకరించిన భూముల్లో ఏ సిటీ నిర్మిస్తారో ఇప్పటికీ స్పష్టత లేదన్నారు. బలవంతపు భూ సేకరణ ఆపలన్నారు. రైతుల భూములను నిషేధిత జాబితా నుండి వెంటనే తొలగించాలన్నారు. క్రయ విక్రయాలకు అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఫార్మాను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఎం ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, పి జగన్, బుగ్గరాములు, మండల కార్యదర్శివర్గ సభ్యులు, పి.బ్రహ్మయ్య, అల్లంపల్లి జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, ఎంజె వినోద్, జంగయ్య, జగన్, విప్లవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# -ఆధ్యాత్మిక కేంద్రంగా సమతా మూర్తి కేంద్రం - మాజీమంత్రి హరీష్ రావు

- సమతా కుంభ్ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు
- ఐదో రోజుకు చేరుకున్న సమతా కుంభ్ బ్రహ్మోత్సవాలు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13(నగరంనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ సమతా మూర్తి (స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ) కేంద్రం ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని మాజీ మంత్రి హరీష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. సమ సమాజ నిర్మాణం కోసం రామానుజాచార్యులు చూపిన బాట అందరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ సమతా మూర్తి కేంద్రంలో సమతా కుంభ్ 2025 తృతీయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఫిబ్రవరి 9వ తేదీన మొదలైన బ్రహ్మోత్సవాలు ఈనెల 19 కొరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నాటికి సమతా కుంభ్ బ్రహ్మోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదో రోజు బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఐదవ రోజు జరిగిన వేడుకలకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ మేరకు హరీష్ రావుకు చిన్న జీయర్ స్వామి మంగళా శాసనాలు అందజేశారు. ఆ తర్వాత యాగశాలకు చేరుకున్న హరీష్ రావు అర్చకులు కంకణ దారణ చేశారు. ఈ సందర్భంగా సమతా మూర్తి కేంద్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి హరీష్ రావు... ఆ తర్వాత తీర్థ గోష్టిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు కు త్రిదండి చిన్న జీయర్ స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు... శంషాబాద్ సమీపంలోని సబుతామూర్తి కేంద్రం ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా వర్ధిల్లడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచానికి మార్గం నిర్దేశం చేసే విధంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి సారధ్యంలో ఏర్పాటైన స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ కేంద్రం హైదరాబాద్ కు ఒక ల్యాండ్ మార్క్ కానుందన్నారు. సమతా కుంభ్ తృతీయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతుండడం పట్ల హరీష్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ చిన్న జీయర్ స్వామి మార్గ నిర్దేశంలో భక్తి మార్గంలో పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.

# చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం

**అఘోరి నాగసాధువు**



మొయినాబాద్ ఫిబ్రవరి 3 ( నగర నిజం ) మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ ప్రధాన ఆలయ అర్చకులు గంగరాజన్ పైన దాడి చేయడం సరైన పద్ధతి కాదని దురస్పృష్టకరమని అఘోరి నాగసాధువు అన్నారు తెలుగు రాష్ట్రాల్లో తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన వీరరాఘవరెడ్డి తాను స్థాపించిన రామరాజ్యం సంస్థలో సభ్యులను చేర్పించాలని, తమకు ఆర్థిక సాయం చేయాలని రంగరాజన్ ను డిమాండ్ చేయగా, దానికి ఆయన నిరాకరించారని ఇటీవల చిలుకూరు. బాలాజీ అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం ఆలయ అర్చకుడు రంగరాజన్ స్వామిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ధర్మం కోసం పోరాడే వ్యక్తిని దాడి చేయడం ఘోరమన్నారు ధర్మానికి పనిచేసిన వ్యక్తి కి ఆ ధర్మమే ఆయననుకాపాడిందని అగోరి నాగసాధువు గుర్తు చేశారు బ్లాక్ మెయిలింగ్ చేసిన వ్యక్తులను ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని అగోరి నాగసాధు సూచించారు అందరినీ అరెస్ట్ చేసి కటకటాల తోరయాలని కఠినంగా శిక్షించాలని అన్నారు వారితోపాటు కన్నయ్య స్వామి భక్తుడు పవన్ కుమార్ ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వాలెంటెన్స్ డే సందర్భంగా లక్కీ గిఫ్ట్ షాప్‌లో సరికొత్త డిజైన్లలో గిఫ్ట్ లభ్యం




హిమాయత్ నగర్/నగర నిజం : ప్రొప్రైటర్ నాగరాజ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన లక్కీ గిఫ్ట్ షాప్స్ లో వాలెంటెన్స్ సందర్భంగా గిఫ్ట్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నాగరాజు మాట్లాడుతూ శుక్రవారం నాడు జరిగే ప్రేమికుల రోజున మీ ప్రియుడికి కానీ ప్రియురాలికి గాని గిఫ్ట్ ఇవ్వాలని అనుకుంటే మా లక్కీ గిఫ్ట్ షాప్స్ ను సందర్శించాల్సిందిగా కోరారు. మొత్తం మావి మూడు బ్రాంచ్లు ఉన్నాయని ఒకటి లక్ష్మీనారాయణ నగర్, ఐ.డి.ఏ ఉప్పల్, రెండవది రామకృష్ణ నగర్, అంబర్పేట్, మూడవ బ్రాంచ్ విట్టల్ వడి నారాయణగూడ లో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. మీరు మా వద్దకు రావాల్సిన అవసరం లేదు ఈ 9542927433 నెంబర్ కు డయల్ చేసి మీకు నచ్చిన గిఫ్టును ఆర్డర్ చేయండి... హైదరాబాద్ లో ఎక్కడైనా మీ వద్దకే మీకు నచ్చిన మెచ్చిన గిఫ్ట్ వివిధ రకాల డిజైన్ల లలో అందజేస్తామని అన్నారు. కావున ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# -భారతీయ భువైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ- హైదరాబాద్‌లో ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంప్




హైదరాబాద్, ఫిబ్రవరి,13, (నగరనిజం) : భారతీయ భువైజ్ఞానిక సర్వే (జిఎస్ఐ) శిక్షణా సంస్థ కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర టిబి సెల్ సహకారంతో ని క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. టిబి నిర్మూలనకు కట్టుబడి 2025 నాటికి టిబిని నిర్మూలించాలనే లక్ష్యంతో 100 రోజుల ప్రత్యేక ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ స్క్రీనింగ్ క్యాంప్‌ను డాక్టర్ ఎస్. రవి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (డీడీజీ) హెడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, టిబి నిర్మూలనలో ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యాన్ని ఆయన ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. టిబి స్క్రీనింగ్ మరియు ముందస్తు రోగ నిర్ధారణ ద్వారా సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఈ శిబిరాలు కీలకపాత్ర వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో ఉచిత టిబి స్క్రీనింగ్, కౌన్సెలింగ్, రోగ నిర్ధారణ సేవలు అందించబడినాయి. ఉద్యోగులు, శిక్షణ పొందుతున్న అధికారులు సహా మొత్తం 120 మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర టిబి సెల్ రంగారెడ్డి జిల్లా టిబి సెల్ నుండి డాక్టర్ అయేషా, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ వాసు ప్రసాద్, డాక్టర్ విల్సన్ అనిల్ కుమార్ నాయకత్వంలోని 15 మంది సభ్యుల వైద్య బృందం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. కార్యక్రమంలో టిబి స్టిగ్మాపై అవగాహన కల్పించబడింది. ఉద్యోగులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్లు సూచించారు. టిబిని ముందుగా గుర్తించడం, సకాలంలో చికిత్స పొందడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు తెలంగాణ రాష్ట్ర టిబి సెల్, రంగారెడ్డి జిల్లా టిబి సెల్ వైద్య బృందాన్నిలిలి డాక్టర్ ఎస్. రవి అభినందించారు. జి.యస్.ఐ.టి.ఐ. టిబి నోడల్ ఆఫీసర్ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ మల్లేష్ గంజి మాట్లాడుతూ, "టిబి నిర్మూలనలో భాగంగా నిర్వహించిన ఈ క్యాంప్ ఉద్యోగులకు మేలైన ఆరోగ్య పరిరక్షణను అందించడమే కాకుండా, ముందస్తుగా రోగ నిర్ధారణ జరిపే అవకాశాన్ని కల్పించింది" అని తెలిపారు. 2025 నాటికి టిబిని నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు ఈ రకమైన స్క్రీనింగ్ క్యాంపులు ఎంతో అవసరం. జిఎస్ఐ శిక్షణా సంస్థ తెలంగాణ టిబి సెల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్యపరమైన అవగాహన కార్యక్రమాలకు దారి తీస్తుందనే నమ్మకంతో ముగిసింది.




# హయాత్‌నగర్‌లో అక్రమ ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం నిల్వ గోదాముపై దాడి



హయాత్‌నగర్, ఫిబ్రవరి 13,(నగరనిజం) : హయాత్‌నగర్ పోలీసు అధికారి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం గోదాముపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 26 క్వింటాళ్లకు పైగా ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం, మూడు తూకం కొలిచే యంత్రాలు, మూడు ఆక్టివా ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల ముందస్తు సమాచారం ప్రకారం, మధ్యాహ్నం 2 గంటల సమయంలో హయాత్‌నగర్ బంజారా కాలనీ, ప్లాట్ నంబరు 47లో అక్రమంగా నిల్వ ఉంచిన గోదాంపై దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రధాన నిందితుడు ఎం.డి. మోసిన్ ను అరెస్ట్ చేశారు.



విచారణలో అతను, తన సహచరులు సలీం, శ్రీకాంత్ కలిసి ప్రజల నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం ను రూ.10 ధరకు కొనుగోలు చేసి, భవిష్యత్తులో అధిక ధరకు విక్రయించేందుకు సిద్ధంగాఉన్నట్లు వెల్లడించారు.నిందితులు బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి జాహీరాబాద్‌కు తరలించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, హయాత్‌నగర్ పోలీసులు సకాలంలో స్పందించి 58 బస్తాల ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం, తూకం కొలిచే యంత్రాలు, ఆక్టివా ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై హయాత్‌నగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ పి.నాగరాజ్ గౌడ్ తెలిపారు.

NN NEWS
నగర నిజం

NN NEWS
నగర నిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE